# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

17వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

గురువారం 14, డిసెంబర్ 2023 పేజీలు - 8


## సోనియా, రాహుల్ గాంధీలను కలిసిన ఉత్తమ్ దంపతులు



కోదాడ, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఢిల్లీలో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు పట్ల సోనియా గాంధీ హర్షం వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే పద్మావతి వివరించారు.

# పడకేసిన ఎస్ఎల్‌బిసి పనులు..... కరిగిపోతున్న కోట్ల రూపాయలు...!

### పెండింగ్ ప్రాజెక్ట్‌లు పూర్తయ్యేనా.... ?

### శ్రీశైలం స్వరంగ మార్గం, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్ట్, ఎత్తిపోతల పథకాలు ముందుకు కదిలేనా....!

### జిల్లాకు ఇద్దరు మంత్రులు....

### సాగు నీటి ప్రాజెక్ట్‌పై ప్రజల ఆశలు





**నల్లగొండ ఉమ్మడి జిల్లా బ్యూరో**

ఉమ్మడి జిల్లాలో పడకేసిన ఎస్ఎల్‌బిసి పననులు, కోట్ల రూపాయలు ఖర్చు చేసిన నెరవేరని లక్ష్యం.జిల్లాకు చెందిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డికి కీలక శాఖలు కేటాయించడంతో పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్‌పై ప్రజల ఆశలు చిగురిస్తున్నాయి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పట్టుబట్టి ప్రాజెక్టులు మంజూరు చేయించుకున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రి కావడం, జిల్లాకు చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి నీటి పారుదల శాఖ ఇవ్వడంతో రైతుల్లో, ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఇద్దరు మంత్రుల నేతృత్వంలో జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు మంచి రోజులు రానున్నాయని భావిస్తున్నారు. ఎస్ఎల్ బిసి స్వరంగ మార్గం మంజూరు, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్ట్‌ను మంజూరు చేయించిన ఘనత కోమటిరెడ్డి దే.ఈ రెండు ప్రాజెక్టులు కూడా కాంగ్రెస్ హయాంలోనే మంజూరైనా ఒక్కడుగు ముందుకు వేయలేక పోయింది. దీనికి తోడు బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన నెల్లికల్లు, అయిటిపాముల సహా 15 ఎత్తిపోతల పథకాల పనులు ఇప్పుడైనా వేగంగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.2007లో ఉదయ సముద్రం ఎత్తి పోతల పథకాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తమ స్వగ్రామమైన బ్రాహ్మణ వెల్లెంలలో రూ. 699 కోట్లతో ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయించారు. అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పథకాన్ని ప్రారంభించి 15 ఏండ్లైనా నేటికి పూర్తి కాలేదు. 10 కిలో మీటర్ల పొడవున స్వరంగం, రిజర్వాయర్, పంప్ హౌస్, పవర్ స్టేషన్ వంటి పనులను పూర్తి చేశారు కాని ప్రధాన కాలువల పనులు చేయకపోవడంతో పాటు వాటికి సంబంధించిన భూసేకరణ కూడా పూర్తి కాలేదు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి స్వరంగ మార్గం ద్వారా నల్లగొండ జిల్లాలోని 3.5 లక్షల ఎకాలకు సాగునీరు, 516 గ్రామాలకు తాగునీరు అందించేందుకు 2007లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని ఒప్పించి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రాజెక్టుకు అంచనా వ్యయం 1925 కోట్లు కాగా ప్రస్తుతం అది 4557కోట్లకు చేరింది.అప్పటి నుంచి 2014 వరకు 7 ఏండ్లలో వేగంగా సాగిన టన్నెల్ పనుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఆ పనులను పట్టించుకోలేదు. జిల్లాలో 43.930 కిలోమీటర్లు టన్నెల్ తవ్వాల్సి వుంది.2014 మే వరకు 23 కిలోమీటర్ల మేర టన్నెల్ తవ్వితే ఆ తర్వాత నుంచి ఇప్పటి వరకు 9 ఎండ్లలో 11.370 కిలోమీటర్ల టన్నెల్ మాత్రమే తవ్వకం పూర్తయింది. మొత్తంగా ఇప్పటి వరకు 34.37కిలోమీటర్ల మేర పూర్తి కాగా ఇంకా 9.56 కిలోమీటర్ల పొడవున టన్నెల్ తవ్వాల్సి వుంది. ఈ టన్నెల్ పనులు పూర్తయ్యేందుకు మరో 1.846 కోట్లు అవసరం వుంది. ఈ స్వరంగాన్ని పూర్తి చేసి నక్కలగండి ప్రాజెక్టు నింపితే దేవరకొండతో పాటు మునుగోడు, నల్లగొండ నియోజకవర్గాల్లోని 516 గ్రామాలకు తాగునీటిని అందించే అవకాశం ఉంది.నాగార్జున సాగర్ ఉప ఎన్నిక సమయంలో ఉమ్మడి జిల్లాల్లో నెల్లికల్లుతోపాటు 14 ఎత్తి పోతల పథకాలకు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ శంఖుస్థాపన చూసి నిధులు మంజూరు చేసిన ఆ పనులు పూర్తి కాలేదు. జిల్లా మంత్రులు ఎస్ఎల్‌బిసి స్వరంగం, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్ట్, ఎత్తిపోతల పై ప్రత్యేక దృష్టి సారించి పనులు పూర్తి చేస్తారని ఉమ్మడి జిల్లా ప్రజలు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.

## రాష్ట్రంలో ప్రజలు అధికార మార్పు కోరుకున్నారు

### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : రాష్టంలో ప్రజలు అధికార మార్పు కోరుకున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. బుధవారం మునుగోడు మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ బిఆర్‌యస్ పాలనపై వ్యతిరేకంగా ఉన్న ప్రజలు ప్రత్యామ్నాయంగా ఉన్న కాంగ్రేస్‌కు పట్టం కట్టారని చెప్పారు. ప్రజల ప్రాణ త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణాను వారి అకాంక్షలు ఆశయాలు అనుగుణంగా నూతన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేయాలని ఆశిస్తూన్నట్లు తెలుపారు. 10 ఏండ్లు ప్రభుత్వం లో ఉన్న బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయిన మరుసటి రోజు నుండి కొత్త ప్రభుత్వం పై మాట్లాడం సరైన విధానం కాదని అన్నారు. ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వలన్నారు. ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చడం ప్రజా ధర్బార్ నిర్వహించడం శుభ సూచకం అన్నారు. మద్యం బెల్టు షాపులు రద్దు పట్ల హర్షం వ్యక్తం చేశారు.పాలనను సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రయత్నం చేస్తున్నరానే భావన ఉందన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కునే బాధ్యత గెలిచినా వారిపై ఉందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావు, మండల నాయకులు పొదపంగి సైదులు, మొగుదాల లక్ష్మినారాయణ, కోలుకులపల్లి జయందర్, కందకడ్ల మురళి, రాములు తదితరులు ఉన్నారు. మునుగోడులో టీడీపీ కార్యాలయంలో ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ బిఆర్ యస్ పాలనా పై వ్యతిరేకంగా ఉన్న ప్రజలు ప్రత్యామ్నాయంగా ఉన్న కాంగ్రేస్ కు పట్టం కట్టారని చెప్పారు. ప్రజల ప్రాణ త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణాను వారి అకాంక్షలు ఆశయాలు అనుగుణంగా నూతన సీఎం రేవంత్ రెడ్డి ప్రజపాలన చేయాలని ఆశిస్తున్నట్లు తెలుపారు. 10 ఏండ్లు ప్రభుత్వంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయిన మరుసటి రోజు నుండి కొత్త ప్రభుత్వం పై మాట్లాడం సరైన విధానం కాదని ప్రభుత్వంనికి కొంత సమయం ఇవ్వలన్నారు.ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చడంప్రజా ధర్బార్ నిర్వహించడం మద్యం బెల్టు షాపులు రద్దు పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాలనను సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రయత్నం చేస్తున్నరానే భావన ఉందన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కునే బాధ్యత గెలిచినా వారిపై ఉందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావు. మండల నాయకులు పొదపంగి సైదులు, మొగుదాల లక్ష్మినారాయణ, కోలుకులపల్లి జయందర్. కందకడ్ల మురళి, రాములు తదితరులు ఉన్నారు.

## సిఎం, మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన గుత్తా

**నల్లగొండ జిల్లా బ్యూరో**

తెలంగాణ శాసన మండలి పర్యవేక్షణకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని, తెలంగాణ శసనసభ మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఛాంబర్‌లో సన్మానించారు. ముఖ్యమంత్రి కి పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువా కప్పి గుత్తా సుఖేందర్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, కొండ సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్లకు పుష్ప గుచ్ఛంలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన వెంకిర్యాల ఎంపీటీసీ

వివరాలు 8లో

### ఎమ్మెల్యే కుంభం సొంత నిధులతో

# బునాదిగాని కాల్వలో గుర్రపు డెక్క తొలగింపు



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని బునాదిగాని కాల్వ,బొల్లెపల్లి కాలువలలో నీటి ప్రవాహానికి అడ్డంగా పెరిగిన గుర్రపు డెక్క ఆకులు,కంప చెట్లను బుధవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ తన సొంత నిధులతో మరమత్తులు చేపట్టారు.కాలువ పనులు పర్యవేక్షించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల గోస పట్టించుకోలేదని,బునాది గాని కాల్వ ద్వారా వచ్చే నీరుతో అనేక గ్రామాల రైతులు పంటపొలాలు వేసుకుంటారని కాల్వలో గుర్రపు డెక్క పెరగడంతో ఆయకట్టు రైతులకు నీరు అందకా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే కుంభం దృష్టికి వచ్చిన వెంటనే కాల్వ మరమత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించడం అభినందనీయం అన్నారు.కాల్వ పనులు త్వరిత గతిన పూర్తి చేసి రైతులకు నీరు అందేలా చూడాలని అధికారులను కసిరెడ్డి ఆదేశించారు.రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, గడ్డం బాల్ రెడ్డి,ఎంపీటీసీలు గోళి నరేందర్ రెడ్డి,గండు వసంతబస్వయ్య యాదవ్, మండల అధ్యక్షుడు సురకంటి సత్తి రెడ్డి,పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,చింతల శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటీసీ సందిగారి బస్వయ్య, నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్,బద్దం వాసుదేవ రెడ్డి, రాజేందర్ నాయక్, బండారు ఆగమయ్య గౌడ్, చెరుకు అచ్చయ్య గౌడ్, సంజీవ రెడ్డి, రామ్ కొండల్, రామకృష్ణ రెడ్డి,పల్లా భాస్కర్ రెడ్డి, బుయ్య సంతోష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భూమి బడి-నూతన ఒరవడి-పొలం బాట పట్టిన పినాకిల్ విద్యార్థులు





నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలోని పినాకిల్ పాఠశాల 7వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి బుధవారం క్షేత్ర స్థాయి పర్యటన చేశారు. భూమిని సర్వేయర్లు రేఖాగణితం, త్రికోణమితి వాటిని ఆధారంగా తీసుకుని సర్వే చేస్తారు. విద్యార్థులందరూ కూడా భూమి కొలతలు తరగతి గది తీసుకుని సర్వే చేస్తారు. విద్యార్థులందరూ కూడా భూమి కొలతలు తరగతి గది పాఠ్యాంశాలను క్షేత్ర స్థాయి అనుభవం ద్వారా నేర్చుకోవడానికి ప్రయత్నం చేశారు. దారాలు, కోణాలు, ఎత్తులు మొదలగు వాటిని తెలుసుకున్నారు. విద్యార్థులలో పఠనాసక్తితో పాటు స్వీయ అనుభవ జ్ఞానాన్ని పెంపొందించడానికిక ఈ పర్యటన కృషి చేస్తాయి. ఈ సందర్భంగా పినాకిల్ విద్యా సంస్థ చైర్మన్ మదార్ మాట్లాడుతూ.... క్షేత్ర స్థాయి పర్యటన మంచి అనుభూతి తద్వారా క్షేత్ర స్థాయిలో ఉత్పన్నమయ్యే భూమి సమస్యలకు పరిష్కారాలు కనుగొనవచ్చు అని అన్నారు. గణితం జీవితంలో ఒక భాగం అని, పినాకిల్ భూమి బడి-నూతన ఒరవడి అనే నినాదంతో క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్ళాము అని, దీని ద్వారి విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ క్షేత్ర పర్యటనలు అవసరమన్నారు. జ్ఞానం పెంపొందిచడం అంటే కేవలం తరగతి గదిలో భోదించడం, వినడం మాత్రమే కాదు అని, అనుభవ పూర్వక అధ్యయనం అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని, విద్యార్థులను ఆయన అభినందించారు.

# కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు





నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ ః నేరేడుచర్ల మున్సిపాలిటీలో కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి పదో వార్డ్ కౌన్సిలర్ నూకల సుగుణమ్మ దంపతులకు నేరేడుచర్ల శివాలయం కమిటీ సభ్యులు ధర్మకర్త రాచకొండ రామకోటేశ్వరరావు దంపతుల పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి కౌన్సిలర్ సుగుణమ్మకు ఘనంగా సన్మానం చేశారు. ఆలయ పూజారి శివయ్య ప్రత్యేక పూజలు అభిషేకం చేసి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి కౌన్సిలర్ సుగుణమ్మకు ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు, ఆలయ ధర్మక్త రామకోటేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు.

# కనీస సామర్థ్యాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

### డిఈఓ అశోక్



నడిగూడేం, మేజర్‌న్యూస్ : కనీస సామర్ధ్యాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డిఈఓ అశోక్ అన్నారు. మంగళవారం నడిగూడేంలోని శ్రీ కొల్లుపాపయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్నతి కనీస సామర్ధ్యాల సాధన కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. విద్యార్థులకు రాయడం, చదవడం, విశ్లేశించడం వంటి సామర్ధ్యాల పెంపుకు కృషి చేయాలన్నారు. పాఠశాల రికార్డులు రిజిష్టర్‌లు పరిశీలించారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట ప్రధానోపాధ్యాయుల శోబన్ బాబు, ఉపాధ్యాయులు సుబ్రమణ్యం పాల్గొన్నారు.

# ఆన్‌దా జాబ్ ట్రైనింగ్ శిక్షణ పరిశీలించిన జానపాటి కృష్ణయ్య

నడిగూడేం,మేజర్‌న్యూస్:నడిగూడేం ప్రభుత్వ జూనియర కళాశాల లో నిర్వహిస్తున్న ఆన్‌దా జాబ్ ట్రైనింగ్ శిక్షణ ను జిల్లా ఇంటర్ విద్యా శాఖాధికారి కృష్ణయ్య బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్వయం ఉపాధి కల్పన కోసమ ఇంటర్ బోర్డు నిర్వహిస్తున్న ఓజెటీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మన్నెం సోమయ్య, అధ్యాపకులు శ్రీధర్, కృష్ణా, మహేష్, వీరన్న,మధార్,నగేష్ పాల్గొన్నారు.



### జిల్లాలో ఆయా శాఖల ద్వారా చేపట్టిన

# అభివృద్ధి పనుల పై కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సమీక్షించారు

నల్లగొండ జిల్లా బ్యూరో



బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మిషన్ భగీరథ, విద్యుత్ శాఖ, గృహ నిర్మాణం, పంచాయితీ రాజ్ తదితర శాఖల వారీగా నిర్వహిస్తున్న పనులను సమీక్షించారు. మిషన్ భగీరథ ద్వారా ఎక్కడ నుండి నీటి సరఫరా జరుగుతుంది, ఎటువంటి సమస్యలు ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నీరు సరఫరా చేసే సోర్స్ గ్రామంలో ఓ.హెచ్.ఎస్.ఆర్ కు సరఫరా, 595 ఫ్లోరైడ్ ప్రభావిత ఆవాస ప్రాంతాలతో సహా, ఎన్ని ఆవాస ప్రాంతాలకు శుద్ధి చేసిన నీటి సరఫరా చేస్తున్నారు. ఎంత పరిమాణంలో, ఎన్ని రోజులు నీటి సరఫరా జరుగుతోంది. పూర్తి వివరాలు పంచాయితీ అధికారిని ఆదేశించారు. నీటి సరఫరా లో విద్యుత్ శాఖ సంబందించి ఎటువంటి సమస్య ఉన్నా అదనపు ట్రాన్స్‌ఫార్మర్ లేదా సాంకేతిక సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించాలని ఎస్.పి.డి.సి.ఎల్.ఎస్.ఈ.ని ఆదేశించారు. జిల్లాలో విద్యుత్ ఉత్పత్తి వినియోగం, డిమాండ్, వ్యవసాయం కనెక్షన్‌లు, విద్యుత్ సరఫరా విషయాలపై ఎస్.పి.డి.సి.ఎల్.ఎస్.ఈ వివరించారు. గృహ నిర్మాణం డబుల్ బెడ్ నిర్మాణంల ప్రగతి పై నిర్మాణ పి.డి.వివరించారు. ఇంకా మౌళిక వసతులు కల్పించని చోట మౌళిక వసతులు కల్పించాలని కోరారు. మున్సిపాలిటీలు, పంచాయితీలు విద్యుత్ బకాయిలు ఉంటే చెల్లించాలని సూచించారు. కిష్ట రాయిన్ పల్లి రిజర్వాయర్ నిర్వాసితులకు ఆర్-ఆర్ పనులు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత ఇరిగేషన్, పి.ఆర్.అధికారులను ఆదేశించారు. పంచాయితీ ఎన్నికల కోసం చేయవలసిన ఏర్పాట్లకు అన్ని చర్యలు తీసుకోవాలని, పంచాయితీ ఎన్నికల సన్నద్ధం పై జడ్.పి.సి.ఈ. ఓ, డి.పి.ఓ వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు హేమంత్ కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్, జడ్.పి.సి.ఈ.ఓ ప్రేమ్ కిరణ్ రెడ్డి, డి.పి.ఓ విష్ణు వర్ధన్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ, మున్సిపల్ కమిషనర్, నల్లగొండ ఇంచార్జీ కందుకూరి వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఎస్.ఈ.డి.వెంకటేశ్వర్లు, ఎస్.పి.డి.సి.ఎల్.ఎస్.ఈ చంద్రమోహన్, గృహ నిర్మాణ పి.డి.రాజ్‌కుమార్, పంచాయితీ రాజ్ ఎస్.ఈ.తిరుపతయ్య, ఈ.ఈ.లు,డి.ఈ.లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వెంకేపల్లి ఆలయ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక




నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన కార్యవర్గ కమిటీని బుధవారం ఎన్నుకున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు చిర్ర విజయ్ కుమార్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఎలిపెద్ది రవీందర్ రెడ్డి, కార్యదర్శులుగా మారోజు సదానందచారి, సైరెడ్డి వెంకట్ రెడ్డిలను, కోశాధికారులుగా తోణుకునూరు సైదులు గౌడ్, ఇమ్మడి విజయ్ కుమార్‌లను, చిట్టి నిర్వహణదారులుగా దేశ గాని కరుణాకర్ గౌడ్, కట్టపోలోజు సతీష్, సలహాదారులుగా చూడి మధుసూదన్ రెడ్డి, వీరారెడ్డి, ఇమ్మడి విజయ్ కుమార్, దూదిగం ఎల్లయ్యలను గౌరవ సభ్యులను తదితరులను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

# నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఫర్నీచర్‌చోరీ




నకిరేకల్, మేజర్‌న్యూస్ : నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోని ఫర్నీచర్ చోరీకి గురైందని నల్లగోండ జిల్లా ఆర్ అండ్ బీ( డీఈ) సురేంద్ర కుమార్ తెలిపారు. బుధవారం నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ఆయన సిబ్బందితో కలిసి పరిశీలించారు. 15 లక్షలకు పైగా విలువచేసే ఫర్నీచర్‌ను మాయం చేసినట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా కూడా అన్ని కార్యాలయాలలో పర్నీచర్ దొంగిలించారని తెలిపారు. 17లక్షలు కేటాయించి ఫర్నీచర్ కోనుగోలు చేశామని నేడు కేవలం రెండు టేబుల్లు, ఒక ఖాలీ బెడ్ మాత్రమే మిగిలిఉన్నాయని తెలిపారు. మాయమైన ఫర్నీచర్ గురించి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు అతని పర్సనల్ సెక్రెటరికి సమాచారం అందించామని యదావిధంగా ఫర్నీచర్ క్యాంప్ ఆఫీస్‌లో ఉండాలని కోరామని తెలిపారు. లేనిపక్షంలో తదుపరి చర్యలు తీసుకుంటామని డీఈ సురేంద్ర కుమార్ తెలిపారు.

# నంబర్ ప్లేట్లు కలిగి ఉండాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : వాహనదారులు తమ వాహనాలకు విధిగా నెంబర్ ప్లేట్లు కలిగి ఉండాలని ఎస్సై ఏ శ్రీకాంత్ రెడ్డి బుధవారం తెలిపారు. పట్టణలోని వాహనదారులు చట్ట ప్రకారం నడుచుకుంటూ తమ వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుండా ఇంకా వాహనాలను నడుపుతున్న వారు కూడా నంబర్ ప్లేట్లను బిగించుకొని పోలీసులకి సహకరించాలని కోరారు.

## ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ ప్రకారం డిసెంబర్ 31 లోగా వానాకాలం 2022-2023 సీజన్

# సి.ఎం.ఆర్ డెలివరీ పూర్తి చేసి ఎఫ్.సి.ఐకి వెంటనే అప్పగించాలి

### అదనపు కలెక్టర్ (రెవిన్యూ) జె.శ్రీనివాస్

*నల్లగొండ జిల్లా బ్యూరో*

ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ ప్రకారం డిసెంబర్ 31 లోగా వానాకాలం 2022-2023 సీజన్ సి.ఎం.ఆర్ డెలివరీ పూర్తి చేసి ఎఫ్.సి.ఐకి వెంటనే అప్పగించాలని అదనపు కలెక్టర్(రెవిన్యూ) జె. శ్రీనివాస్ కోరారు. బుధవారం అదనపు కలెక్టర్ తన చాంబర్లో అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వానాకాలం 2022-23 సీజన్లో 2.98 లక్షల మెట్రిక్ టన్నుల సి.ఎం.ఆర్.డెలివరీ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 2.78 లక్షల మెట్రిక్ టన్నుల సి.ఎం.ఆర్(93శాతం) మిల్లర్‌లు డెలివరీ చేశారని, మిగిలిన 20 వేల మెట్రిక్ టన్నుల సి.ఎం.ఆర్ డిసెంబర్ 31 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. వానాకాలం పూర్తి చేసిన మిల్లర్ లు యాసంగా 2022-23 సి.ఎం.ఆర్.డెలివరీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. యాసంగి 2022-2 సీజన్ కు సంబందించి 4.66 లక్షల మెట్రిక్ టన్నుల సి.ఎం.ఆర్.కు గాను ఇప్పటి వరకు 1.04 లక్షల మెట్రిక్ టన్నుల సి.ఎం.ఆర్.డెలివరీ చేశారని తెలిపారు. ఈ విషయంలో జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లర్లను అప్రమత్తం చేస్తూ పౌరసరఫరాల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా రైస్ మిల్లర్ల వారిగా ఎన్ఫోర్స్మెంట్ టీం ల ద్వారా పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వరరావు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు, పౌర సరఫరాల డి.టిలు పాల్గొన్నారు.



# మహా మంచిమాట

కోదాడ, మేజర్‌న్యూస్ : కులం అడ్డుగోడలు – మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్ధాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. ”కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల 'సమాజవాదం' బలపడుతుంది. హిందూ-ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు” అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ ”ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని” కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలువుతున్నారు. మత విశ్వాసం, కులహౌదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, 'స్థాయి' (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న 'అహం'తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు.

నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి.

రక్త సంబంధీకులు అన్య కుల, మతస్తులను ప్రేమించి, పెండ్లాడే సమయంలో వారి కుటుంబ సభ్యులు ఇంత కిరాతకంగా ప్రవర్తించేందుకు వారి చుట్టూ ఉన్న సాటి కులస్తులు, మతస్తులు కూడా ఒక ప్రధాన కారణం. ఇంకా భూస్వామ్య భావజాలం అధికంగా ఉన్న మన దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామంపై తమ పట్టు నిలువుకునేందుకు కులపెద్దలు ఇలాంటి విషయాలలో ఆయా కుటుంబీకులపై నిర్ధాక్షిణ్యంగా, దారుణంగా ప్రవర్తిస్తారు. హర్యానా ఖాఫ్ పంచాయతీలంత భయంకరంగా భౌతిక దాడులకు పాల్పడనప్పటికీ, మానసికంగా, సామాజికంగా వారిని ఒంటరి చేసి, వెలివేస్తారు. కుల, మతాతీత వివాహాలు జరిగిన కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు వివాహాలు కాకుండా వేధిస్తారు. సాటి సమాజం నుంచి ఎదురయ్యే ఈ దారుణ మానసిక, శారీరక, సామాజిక దాడిని తట్టుకోలేక తమ పిల్లలు చేసిన 'పాపానికి' ప్రక్షాళనగా పాము తన పిల్లలను తానే చంపుకుతిన్నట్టు ప్రవర్తిస్తారు.

ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం పలికిన హిత వచనాలు, చేసిన సూచనలు సాటి మనుషుల పుట్టుక కారణంగా వారిపై వివక్ష ప్రదర్శించే చెంపపెట్టులాంటివి. మూర్ఖపు కులతత్వం నిండిన తల్లిదండ్రులకు, రక్త సంబంధీకులకు కనువిప్పులాంటివి. సర్వోన్నత న్యాయస్థానం హితవచనాలను నిండుమనస్సుతో స్వీకరిద్దాం. మనమూ పాటిద్దాం. వివక్ష కానరాని ఉన్నత సమాజంవైపు అడుగులేద్దాం.

# ఒకే భాష ఎవరి కోసం..?

***”జన గణ మన అధినాయక జయహే!***
***భారత భాగ్యవిధాతా!***
***పంజాబు సింధు, గుజరాత, మరాఠా***
***ద్రావిడ, ఉత్కళ, వంగ!***
***వింధ్య, హిమాచల, యమునా గంగ***
***ఉచ్ఛల జలధితరంగ!”...***

అంటూ వైవిధ్య భరితమైన భారతదేశ భౌగోళిక, భాషా, సాంస్కృతిక ముఖచిత్రాన్ని హృద్యంగా ఆవిష్కరిస్తాడు విశ్వకవి రవీందద్రనాథ్ ఠాగూర్.. ఇది కోట్లాది మంది భారతీయులు గొంతుల్లో ప్రతిధ్వనించే మన జాతీయగీతం. మన జాతీయ భావనకు, నిజమైన భారతీయతకు ఓ ప్రతీక. రవీందుడు చెప్పినట్టు భిన్న మతాలకు, భిన్నజాతులకు, భిన్న భాషలకు, విభిన్న సంస్కృతులకు నిలయం ఈ నేల. భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వమే భారతీయతగా నిర్మించబడ్డ దేశం. కాబట్టే సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ”ప్రతిజ్ఞ” చేస్తున్నాం. కానీ నేడు ఆ భారతీయతకే ప్రమాదం ముంచుకొస్తుందా..? పాలకపార్టీ నేతల ప్రకటనలు, వారి పాలనా తీరూ చూస్తుంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. ”ఒకే దేశం.. ఒకే భాష” అంటూ బీజేపీ అధ్యక్షుడు, హోం మంత్రి అమిత్‌షా తాజా ప్రకటన దీనిని మరింత రుజువు చేయటమే కాదు, దేశంలో ప్రకంపనలు సృష్టిస్తున్నది.

”హిందీ దివస్” సందర్భంగా.. హిందీ జాతీయ భాషగా అమలు పరచాలనీ, అందరూ హిందీ మాట్లాడాలనీ, దేశాన్ని ఏకం చేయగలిగే భాష హిందీ ఒక్కటేననీ సెలవిచ్చారు అమిత్‌షా. ఇది రాజ్యాంగ విరుద్ధమే గాక, భారతదేశ ఔన్నత్యానికే పెను సవాలు. ఎందుకంటే.. ఈ దేశం భిన్న జాతుల, మతాల, భాషల, సంస్కృతుల సమాహారం. అందుకే స్వాతంత్ర్యానంతరం ఈ దేశాన్ని ”భారత యూనియన్”గా ప్రకటించుకున్నాం. కానీ, ఇప్పుడా సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే విధంగా బీజేపీ వ్యవహరిస్తున్నది. ఇప్పటికే అమలులోకి తెచ్చిన ఆర్టికల్ 370 రద్దు వంటి అప్రజాస్వామిక నిర్ణయాలు మొదలుకుని ఇప్పుడు ”ఒకే దేశం ఒకే భాష” అనే అప్రజాస్వామిక ప్రతిపాదన వరకూ అన్నింటా ఇదే వ్యక్తమవుతుండటం గమనార్హం! ఈ దేశంలో 130 కోట్లమంది ప్రజలున్నారు. మెజారిటీ ప్రజలకు హిందీ మాతృభాష కాదు. దేశం మొత్తం మీద చూసినా హిందీ మాట్లాడేవారు 45శాతానికి లోపే. కాబట్టే మన రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో 22 భాషల్ని అధికార భాషలుగా గుర్తించింది. ఈ విధంగా అన్ని భాషలకూ సమాన ప్రాధాన్యతనిస్తూ మన భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడటానికి, భావోద్వేగపరమైన అనేక సమస్యల పరిష్కారానికీ కృషి చేసారు మన రాజ్యాంగ నిర్మాతలు. ఈ నేపథ్యాన్ని విస్మరించి ఒక భాషను దేశం మొత్తం మీద రుద్దడమంటే అది ప్రజలపై దాడి చేయడమే. 21వ రాజ్యాంగ సవరణ 1967 ద్వారా రాష్ట్రాలకు కల్పించిన భాషాధికారాలకు చెల్లుచీటి రాయడమే. అంతే కాదు.. దేశంలో ప్రతి పౌరుడు తనకు నచ్చిన భాషను ఎంచుకునే హక్కును కల్పించే రాజ్యాంగంలోని 29వ అధికరణాన్ని కూడా ధిక్కరించడమే. ఇంతకు తెగించి కోట్లాది ప్రజల మాతృభాషలను కాలరాసాక ప్రజల అభివ్యక్తికి అసలు అవకాశముంటుందా..!? ఇది ప్రజలను తాము పుట్టిన మట్టికి తమనే పరాయివాళ్లను చేయడం కదా..!? అటువంట ప్పుడు భారతదేశం నా మాతృభూమి అని, బహువిధమైన నాదేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ఎలా చెప్పుకోగలం..!?

అందుకే అమిత్‌షా ప్రకటన పట్ల ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. హిందీయేతర రాష్ట్రాలన్నీ విమర్శలతో విరుచుకుపడుతున్నాయి. ప్రత్యేకించి దక్షిణాది భగ్గుమంది. ఆయా రాష్ట్రాల ప్రజలూ, భాషా సాంస్కృతిక సంస్థల నిరసనలు మిన్నంటాయి. ఆయా రాష్ట్రాల బీజేపీయేతర ముఖ్యమంత్రులందరూ స్పందించారు, ఖండించారు. కానీ తెలుగు నేలమీద ఆ స్థాయి స్పందనలు లేకపోవడం, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులిద్దరూ నోరు మెదపకపోవడం విచారకరం.

రాజ్యాంగంలో పేర్కొన్నట్టు ప్రజలు ప్రధానంగా మాట్లాడే 22 అధికార భాషల్లో హిందీ కూడా ఒకటన్న విషయాన్ని మరుగునపెట్టి.. హిందీ ఒక్కటే జాతీయ భాష అన్న అబద్ధాన్ని నెత్తిన పెట్టుకుని ఊరేగజూస్తున్న పరివారానికి అడ్డుకట్ట వేయకపోతే జరుగబోయేది సాంస్కృతిక విధ్వంసమే. అది చరిత్రనే కాదు, భవిష్యత్తునూ మంటగలువుతుంది. ఇది అమిత్‌షా బృందానికి తెలియనిదేమీ కాదు. తెలిసీ ఎందుకు చేస్తున్నారంటే.. వారికి కావల్సింది కూడా అదే కాబట్టి. మౌలికంగానే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లది భారతీయ సాంస్కృతిక వైవిధ్యానికీ, చారిత్రక నేపథ్యానికీ, భిన్న జాతుల, మతాల సహజీవన సౌభ్రాతృత్వానికీ విరుద్ధమైన భావజాలం. భారత రాజ్యాంగానికీ, దాని లౌకిక స్ఫూర్తికీ వ్యతిరేకమైన రాజకీయ సిద్ధాంతం. కాబట్టి ఆ సిద్ధాంతాల ప్రాతిపదికనే అవి పాలన సాగిస్తున్నాయి. కానీ వాస్తవమేమిటంటే.. వారు ప్రతిపాదిస్తున్న హిందీ, హిందూ, హిందూత్వలకు భిన్నమైనదీ, ఉన్నతమైనదీ, విస్తృతమైనదీ ఈ దేశం. ”భిన్నత్వంలో ఏకత్వమ”నే భారతదేశ విశిష్టతనూ, ప్రత్యేకతనూ మరిచి, హిందీ మాత్రమే ఈ దేశాన్ని ఏకం చేయగలదనడం ముమ్మాటికీ తప్పుడు అభిప్రాయం. అయినా అధికారం చేతిలో ఉంది కదా అని బలవంతంగా రుద్దితే అది భాషాపరమైన యుద్ధాలకు దారితీసి దేశ సమైక్యతకూ, సమగ్రతకూ ముప్పు తెస్తుందే తప్ప ఐక్యత ఎలా సాధిస్తుంది..!? ఇది ఒకే దేశం, ఒకే జాతి, ఒకే సంస్కృతి, ఒకే ఎన్నిక అనే ఆర్ఎస్ఎస్ భావజాలంలోంచి పుట్టుకొచ్చిన కుతంత్రం. ఈ కుతంత్రాలను గ్రహించి ఎండగట్టడం ద్వారా మాత్రమే ఈ దేశ ఐక్యత కాపాడుకోగలం.

# మూఢత్వానికి పరాకాష్ట

నల్గొండ, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీకి చెందిన భోపాల్ ఎంపీ సాధ్వీ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ మళ్లీ రెచ్చిపోయారు. అజ్ఞానాన్ని, అశాస్త్రీయతను, మూఢనమ్మకాలను, అబద్ధాలనూ ప్రచారం చేయడంలో పేరు గాంచిన ప్రజ్ఞాసింగ్ ఇప్పుడు చేతబడులపై పడ్డారు. ఇటీవల మరణించిన తమ పార్టీనేతలు అరుణ్‌జైట్లీ, సుష్మస్వరాజ్‌లు ప్రతిపక్షాలు చేసిన చేతబడుల కారణంగానే చనిపోయారని ఆమె శెలవిచ్చారు. సోమవారం భోపాల్‌లో జరిగిన జైట్లీ సంతాపసభలో ఆమె మాట్లాడుతూ ”మీరు నమ్మండి.. నమ్మకపోండి.. నేను చెప్పింది నిజం.. జరిగిందదే.. ప్రతిపక్షాల చేతబడుల కారణంగానే జైట్లీ, సుష్మలు మరణించారు' అని స్పష్టం చేశారు. తాను పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఉండగానే ఓ సాధువు ”చెడుకాలం రాబోతున్నందున జాగ్రత్తగా ఉండాలని” హెచ్చరించారనీ, అయితే తాను ఆవిషయం మరచిపోయాననీ జైట్లీ, సుష్మ మరణాల తరువాత స్వామీజీ చెప్పిన సంగతి తనకు గుర్తుకొచ్చిందనీ ప్రజ్ఞా చెప్పుకొచ్చారు. ఇలాంటి అసత్యాలను, మూఢనమ్మకాలను ప్రచారం చేయడం ప్రజ్ఞాకు కొత్తేమీ కాదు.

### రాష్ట్రీయ బాల స్వస్థీయ ఆధ్వర్యంలో

## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని కొండమడుగు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం రాష్ట్రీయ బాల స్వస్థీయ భువనగిరి టీం-ఎ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.విద్యార్థులకు అనారోగ్య సమస్యలు ఉన్న వారిని భువనగిరి ప్రభుత్వం ఆసుపత్రికి సిఫార్సు చేశారు.ఈ సందర్భగా డాక్టర్ మధు మాట్లాడుతూ రాష్ట్రీయ బాల స్వస్థీయ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.విద్యార్థులు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునిత, ఫార్మసిస్ట్ రేణుక,ఏఎన్ఎం రాజేశ్వరి,ఆశావర్కురు సరిత,శ్రీకాంత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో ప్రావీణ్యం పొందిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు

### విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

### ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాస్...



చండూర్, మేజర్న్యూస్ : ఇటీవల జరిగిన రైఫిల్ షూటింగ్, టైక్వాండో, కరాటే పోటీల్లో గెలిపొందిన విద్యార్థులకు స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ధ్రువపత్రాలు, మెడల్స్, బహుమతులు ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారవుటకు ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని, మట్టిలో మాణిక్యాలు గాంధీజీ విద్యార్థులని, గ్రామీణ ప్రాంతంలో ఇటువంటి క్రీడాకారులను తయారు చేస్తున్న కరాటే ట్రైనర్ శ్రీధర్ సాగర్, టైక్వాండో ట్రైనర్ రమేష్, రైఫిల్ షూటింగ్ ట్రైనర్ నాని, అన్వేక్షను అభినందించారు. గత నెల కోదాడలో జరిగిన రెండవ తెలంగాణ స్టేట్ టైక్వాండో ఛాంపియన్షిప్ లో ఎం.డి రయాన్(6వతరగతి) సిల్వర్ మెడల్ సాధించాడని, మంగళవారం రోజు కోదాడలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైఫిల్ షూటింగ్ లో ఎం.డి. మెహరీన్(7వ తరగతి), చెరుకు పూజిత(9వ తరగతి), జిల్లా స్థాయిలో గెలుపొంది, రాష్ట్రస్థాయిలో గెలుపొంది, రాష్ట్రస్థాయి ఎస్జిఎఫ్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. అదే విధంగా ఆదివారం రోజు నల్లగొండలో నిర్వహించిన కరాటే పోటీల్లో ఏడుగురు విద్యార్థులు రెడ్ బెల్టును, 12మంది విద్యార్థులు ఎల్లో బెల్ట్ను సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్స్ చెరిపెల్లి రామయ్య, సత్యనారాయణ మూర్తి, కట్టేకోల వెంకటరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మాలధారణ స్వాములకు ఆధ్యాత్మిక ఈశ్వరీయ సందేశం



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : అయ్యప్ప స్వామి ఆలయం ఆవరణలో మాలధారణ స్వాములకు బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ఈశ్వరీయ సందేశం అందించారు. బ్రహ్మకుమారీస్ ప్రతినిధి బి క నరేష్ ఆధ్వర్యంలో 120 మంది దీక్షధారణ స్వాములకు పలు అంశాలపై సందేశం ఇచ్చారు. గురుస్వాములు ఆదినారాయణ, శ్రీను, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## తండ భూమిని ఆక్రమించుకున్న వారి పైచర్యలు తీసుకోవాలి



చివ్వెంల, మేజుర్న్యూస్ః టికం నాయక్ తండా ప్రజలకు సంబంధించిన భూమిని కబ్జా చేసుకొని ఫెన్సింగ్ వేసుకున్న వ్యక్తిపైన, వారి కుటుంబ సభ్యుల పైన చర్యలు తీసుకోవాలని తండ ప్రజలు కోరుతున్నారు. బుధవారం మండల పరిధిలోని టికం నాయక్ తండాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దారావత్ మల్సూర్, ధరావత్ నాగు, భీక్యా మాట్లాడుతూ తండాకు చెందిన భూమిని తండాకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి భూమిని కబ్జా చేసుకున్నాడని తెలిపారు. గతంలో అదే ఉద్యోగి తండాకు చెందిన ఓ కుటుంబ భూమిని ఆక్రమించుకొని ఇల్లు నిర్మాణం చేసుకున్నాడని అతని ఆగడాలకు హద్దులేకుండా పోయిందన్నారు. ఆ ఉద్యోగి సొంత మండలంలో ఉద్యోగం చేసుకుంటూ అమాయక ప్రజల భూములను ఆక్రమించుకుంటున్నాడని ఆరోపించారు. అధికారులు తండాలో పూర్తి విచారణ చేసి ఆ అధికారి పైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరి, బానోత్ లింబా, ధరావత్ గోల్య తదితరులు పాల్గొన్నారు.

## దుప్పట్ల అందచేత

మోత్కూర్, మేజర్న్యూస్ః మోత్కూర్ మండలంలోని పాటిమట్ల గ్రామంలో శ్రీ రాజ మాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్సై శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా ఒంటరి మహిళలకు, వృద్ధులకు దుప్పట్లను అందజేశారు. సుమారు 40 మందికి శ్రీ రాజమాత ఫౌండేషన్ ఫౌండర్ ఉదయ్ కుమార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మనోజ్ కుమార్ రెడ్డి, సభ్యులు రచ్చ సర్వ రెడ్డి, ఫౌండేషన్ ఎడ్యుకేషన్ సెంటర్ వాలంటీర్స్ పాల్గొన్నారు.



## వ్యవసాయ డిగ్రీ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం ఎంతో ముఖ్యం



గరిడేపల్లి, మేజర్న్యూస్ః గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా మల్లారెడ్డి యూనివర్సిటీకి చెందిన బియస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ (పిఆర్ఎ) కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు కె.వి.కె. సస్యరక్షణ శాస్త్రవేత్త డి. ఆదర్శ్ తెలిపారు. బుధవారం నాడు గడ్డిపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన గ్రామీణ అవగాహన సద స్సు కార్యక్రమంలో పాల్గొని పరిశీలించారు. ఈ ప్రక్రియలో వ్యవసాయ విద్యార్థులు గ్రామస్తులతో సంభాషించి వారి సమస్యలను గురించి తెలుసుకొని వాటి ని పరిష్కరించడానికి గ్రామ పటం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వెన్ డయాగ్రమ్, పై-చార్ట్, చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి, గ్రామంలోని రైతుల వర్గీకరణ, జనాభా భౌగోళికప్రాంతం, నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడ పీడల నివారణకు ఆచరిస్తున్న మొదలగు విధానాల అంశాలపై, పై-చార్ట్ లో చిత్రీకరించి రైతులకు అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె. సస్య రక్షణ శాస్త్రవేత్త డి.ఆదర్శ్, రైతులు అంజయ్య, రామయ్య,ఉపేంద్ర, శ్రీనివాస్, నాగయ్య, నాగరాజు, నవీన్, రాములు, మల్లారెడ్డి యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థులు గణేష్, నోయల్, అక్షిత్, పర్దీప్, సుజీత్, నితిన్, ఆదిత్య పాల్గొన్నారు.

## బోడ్డు అజయ్ కుమార్ మృతదేహాన్ని సందర్శించిన చిరుమర్తి



రామన్నపేట, మేజర్న్యూస్ : మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన బొడ్డు అజయ్ కుమార్ యాక్సిడెంట్లో మృతి చెందారు. విషయం తెలుసుకున్న, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గ్రామానికి విచ్చేసి అజయ్ కుమార్ మృతదేహం పై పుష్ప గుచ్చం ఉంచి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబానికి అండగా ఉంటానని మనోధైర్యం కోల్పోవద్దని, చిరుమర్తి లింగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, ఎంపీటీసీ సభ్యురాలు గాదె పారిజాత ముకుందం, మండల కో ఆఫ్షన్ సభ్యులు ఎండి.ఆమీర్, బిఆర్ఎస్ నాయకులు నీల దయాకర్, పోతరాజు సాయికుమార్, జడ సంతోష్, మామిళ్ళ కుమారస్వామి, ఉడతల శీను, కర్రె శ్రీనివాస్, జాల అమరేందర్ రెడ్డి, చెరుకు ఉపేందర్, బాసాని రాజు, కుక్కు సాయి, గుండాల గణేష్, ఉయ్యాల సాయి, ఉంద్రా క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## అశ్విని మెటర్నటీ హాస్పిటల్లో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

యాదగిరిగుట్ట, మేజర్న్యూస్ : అశ్విని మెటర్నటీ హాస్పిటల్లో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం చేస్తున్న డాక్టర్ రాధాకృష్ణమూర్తి అశ్విని మెటర్నిటీ హాస్పిటల్ శ్రీకర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో బుధవారం ఉ.10గంలనుండి 4గంల వరకుఉచిత వైద్య శిబిరం ప్రారంభం చేస్తున్న డాక్టర్ రాధాకృష్ణమూర్తి ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంగ రెక్క స్వామి, మెడికల్ షాప్ రాజు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

## రెడ్‌క్రాస్ రాష్ట్ర చైర్మన్ అజయ్ మిస్రా





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం పిట్టలగూడెం ఇండియన్ రెడ్ క్రాస్ ఆద్వర్యంలో 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్దలకు బుధవారం ఉచిత వైద్య శిభిరం నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం పిట్టలగూడెంలో తిరిగి వారి జీవనవిధానం మరియు ప్రభుత్వం నుంచి వారికి అందుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. నివసించటానికి గూడుకూడ సరిగా లేని వారికి 45 గుడిసెల పై టాటి కప్పుకోవడానికి టార్పాలిన్ కవర్లు పత్రీలను, వృద్దులకు చలికాలంలో చలివేయకుండా ఉండేందుకు 48 మందికి రగ్గులను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ అజయ్ మిస్రా ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ జండగే వారికి ఆహ్వానం పలికి దుష్యాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ కు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అప్పగించిన పనులను దిగ్విజయంగా ప్రజల్లోకి తీసుకెల్లడమేకాకుండా ప్రజలను చైతన్య వంతులను చేయడంలో ముందజలో ఉంచిన సభ్యులందరిని అబినందించారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ లక్ష్మీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ జిల్లా లో ఇప్పటివరకు 16 క్యాంపు లను పూర్తి చేశామని తెలిపారు. డివిజన్ చైర్మన్ సిద్ది వెంకట్ రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి జిల్లా లోఇప్పటివరకు నిల్వహించిన క్యాపులకు సహకరించిన డాక్టర్ విజయ్, వైరి వైద్య బృందంకు, రెడ్ క్రాస్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర సిఈఓ మదన్ మోహన్ మాట్లాడుతూ యాదాద్రి జిల్లా అభివృద్ధికి రెడ్ క్రాస్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ లత, దిడ్డి బాలాజీ, అంజయ్య, జంపాల అంజయ్య, శ్రీనివాస్, హమీద్, ఉపేధర, స్పందన, రేణుకా, మోత్కూరు రెడ్ క్రాస్ చైర్మన్ ఓ.సత్యనాద్, సెక్రటరీ మంగేష్, ముప్పవెంకట్ రెడ్డి, అనిల్, బాలంల మధు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలకు బెడ్‌షీట్ పంపిణీ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ షెడ్యూల్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాలలో బుధవారం విద్యార్థినులకు బెడ్ షీట్లను, వసతి గృహాం అధికారి,డి రాజాలు బాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు విద్యలో మంచి ఫలితాలు సాధించాలని, డి.రాజాలు బాయి అన్నారు. ఈకార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ తపాల ఉద్యోగుల నిరవధిక సమ్మె

## నిలిచిపోయిన ఉత్తరాల బట్వాడ

## వీలైనంత త్వరగా మా సమస్యలను పరిష్కరించాలి

## ఏఐజిఎస్‌యు అధ్యక్షులు మానుపాటి శ్రీనివాస్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఉప తపాల శాఖ కార్యాలయం ముందు గ్రామీణ తపాల ఉద్యోగులు డిమాండ్ల సాధన కోసం చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం నాటికి రెండో రోజుకి చేరుకుంది. ఏఐజిఎస్‌యు అధ్యక్షులు మానుపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ మా సమ్మె ప్రభావంతో ఉత్తరాలు బట్వాడా దేశవ్యాప్తంగా పూర్తిగా నిలిచిపోయానని తెలిపారు. ఎలాంటి లావాదేవులు జరగకుండా రైతులకు, ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన డబ్బులు దేశవ్యాప్తంగా స్తంభించినాయి అన్నారు.మా సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి పలు దపాలుగా ప్రభుత్వానికి విన్నవించుకున్న పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర సంఘాలు ఆధ్వర్యంలో ఒక్కరోజు సమ్మె చేసిన మా యొక్క డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించకపోవడంతో మా సమ్మె అనివార్యంగా మారిందని పేర్కొన్నారు. మా సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని ఇంకా ఉదృతం చేస్తామని తెలిపారు. మా సమ్మెకు ప్రజా సంఘాలు, మేధావులు రైతులు సంఘీభావం తెలపాలని కోరారు. సమ్మెలో పాల్గొన్న వారిలో ఏఐజీడిఎస్యు కార్యదర్శి బి.నాగేష్, గౌరవాధ్యక్షులు యాదగిరి స్వామి, ఉపాధ్యక్షులు జి.అరుణ కోశాధికారి దుర్గాభవాని, యాదయ్య, దివ్య, అనిత, యూసుఫ్, రాధా, గణేష్, లావణ్య తదితరులు ఉన్నారు.

# రాష్ట్రపతి పర్యాటనకు ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు






భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఈ నెల 20న భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్యటన నేపథ్యంలో గురువారం చౌటుప్పల్ ఆర్డీవో జగన్నాథ రావు, అడిషనల్ డీసీపీ రవికుమార్, జిల్లా చేనేత జౌళి శాఖ ఏడి విద్యాసాగర్, తహసిల్దార్ వీరాబాయితో కలిసి హెలిప్యాడ్ కోసం స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అధికారులు, మున్సిపల్ అధికారులు విద్యుత్ అధికారులతో కలిసి స్థలం, హెలిప్యాడ్ దిగే ప్రదేశంలో స్థలాన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు అక్కడ ఉన్న కరెంటు సంబంధించిన తీగలను తొలగించాలని ఆదేశించారు. అనంతరం బాలాజీ ఫంక్షన్ హాల్‌లోన్ వెళ్లి దానికి ఏర్పాట్లకు సంబంధించిన అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ శంకరయ్య, ఆర్ ఐ వెంకట్ రెడ్డి, ఎస్సై విక్రం రెడ్డి, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస స్వామి, సీనియర్ అసిస్టెంట్ రాజేష్ పాల్గొన్నారు.

## వైభవంగా గురుస్వామి గుండ్ల రాజారం ఆధ్వర్యంలో

# మహా పడిపూజ




భూదాన్‌పోచంపల్లి, మేజర్ న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దేశ్ ముఖి గ్రామంలో గురువారం గురుస్వామి గుండ్ల రాజారాం ఆధ్వర్యంలో 18వ మెట్ల మహా పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి అంతటి ధనరాజ్ ఆధ్వర్యం లో స్వామివారికి గణపతి పూజ సుబ్రహ్మణ్య స్వామి సహస్రచన, అయ్యప్ప స్వామికి సర్వాభిషేక కార్యక్రమాలతో పాటు 18 మెట్ల జ్యోతులను వెలిగిస్తూ మహా పడిపూజ కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. గురుస్వామి గుండ్ల రాజా రామ్‌ని స్వర్ణ ఉంగరా లతో అలంకరణ చేసి శిష్య బృందమంతా సన్మానించారు. అనంతరం గురుస్వామి కొబ్బరి మొక్కను కానుకగా అందించారు. ఈ సందర్భంగా స్వాముల భజనలు తో ప్రాంగణమంతా కోలాహ లంగా మారింది.అనంతరం భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి స్వామివారిని ఊరేగించారు. కార్యక్రమంలో గురు స్వాములు వెంకటేష్, కనమోని స్వామి, రాజు, శంకర్, యాదగిరి, ఆర్.యాదగిరి పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు శాతం పెంచాలి

## బీసీ యువజన సంఘం

## రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : రాబోయే స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న 23 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని బీసీ డిక్లరేషన్‌లో పొందుపరిచారని గుర్తుకు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన శుభ సందర్భంగా స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని 23 శాతం ఉన్న బిసి రిజర్వేషన్లను 42 శాతంకు పెంచి బీసీ లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ఎన్నికలు నిర్వహించాలని కోరారు. రిజర్వేషన్లు పెంపు వల్ల మున్సిపాలిటీ, పంచాయతీలో 23,973 మంది బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుంది అని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై స్పష్టత లేకుండా ఎన్నికలు నిర్వహించవద్దని ప్రభుత్వాన్ని కోరారు.

# పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం కుర్మేడు ఎక్స్ రోడ్డు గని చంద్రయ్య పంక్షన్ హాల్‌లో గొల్లపల్లి గ్రామానికి చెందిన అనంతుల స్వరూప పెద్ద జంగయ్య కుమారుడు శివ మల్లేష్ శ్వేతల వన్సిక గౌడ్ మొదటి పుట్టిన రోజు వేడుకలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు పందుల జగదీష్ గౌడ్, చాట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలుగులో అత్యధికంగా స్ట్రీమ్ చేయబడిన కళాకారుడిగా అగ్రస్థానంలో..ఎస్.ఎస్ తమన్

## -అత్యధికంగా ప్లే చేయబడిన తెలుగు పాట -నా రోజా నువ్వే




హైదరాబాద్,(మేజర్ న్యూస్ ప్రతినిధి):డౌన్లోడ్ లు రోజువారీ యాక్టివ్ వినియోగదారుల పరంగా భారత దేశంలో నంబర్ -1 మ్యూజిక్ స్ట్రీమింగ్ యాప్ అయిన వింక్ మ్యూజిక్ ఇటీవలే వింక్ రివైండ్ 2023ని ఆవిష్కరించింది. ఈ సంవత్సరం భారతీయ సంగీత రంగాన్ని శాసించిన టాప్ ఆర్టిస్టులు,ఆల్బమ్లు పాటలను ప్రకటించింది. ప్రముఖ తెలుగు ప్లే బ్యాక్ సింగర్ ఎస్.ఎస్ తమన్ తెలుగు భాషలో వింక్ మ్యూజిక్ లో అత్యధిక స్ట్రీమ్ చేసిన ఆర్టిస్ట్. ప్లాట్ఫామ్లో అత్యధికంగా ప్రసారం చేయబడిన తెలుగు పాటల జాబితాలో కుషిచిత్రంలోని నా రోజా నువ్వే ట్రాక్ అగ్రస్థానంలో ఉంది. దసరా ఆల్బమ్లోని చమ్కీలా అంగీలేసితర్వాతి స్థానంలో ఉంది. తెలుగు టాప్ 20,ఎస్పీబి మధుర గీతాలు 2023లో అత్యధికంగా ప్రసారం చేయబడిన తెలుగు ప్లేలిస్ట్ లు. ఈ సంవత్సరం రివైండ్ మ్యూజికల్ రాశిచక్రం వంటి ప్రత్యేక అంశాలను అందిస్తుంది.ఇది అభిమానుల మమేకాన్ని ట్రాక్ చేసే ఇంటరాక్టివ్ యాక్టివిటీ బ్యాడ్జ్. వినియోగదారుల అత్యంత అభిమాన ఆర్టిస్టులను బహిర్గతం చేస్తుంది. వింక్ శ్రోతలు వారి టాప్ పాటల యొక్క వ్యక్తిగతీకరించిన ప్లేజాబితాను కూడా స్వీకరించారు. తమ అభిమాన కళాకారుడి నుండి ప్రత్యేక వీడియో సందేశంతో పాటు. వింక్ స్టూడియో అనేది స్వతంత్ర కళాకారుల కోసం భారతదేశవు అతిపెద్ద సంగీత పంపిణీ ఆవరణ వ్యవస్థ. ఇది 1300 కంటే ఎక్కువ బలమైన కళాకారుల సంఘంగా ఉంది. ఈ కళాకారులలో 55% శాతం మంది ఈశాన్య రాష్ట్రాల నగరాలతో సహా నాన్-మెట్రోపాలిటన్ ప్రాంతాల నుండి వచ్చారు. ఈ సృజనకారులకు సృజనాత్మక వ్యక్తీకరణకు మార్గాలను అందించడం ద్వారా.. డబ్బు ఆర్జన,దృశ్యమానతతో వారి సవాళ్లను పరిష్కరించడం ద్వారా వారికి సాధికారత కల్పించడం లో ప్లాట్ఫామ్ పాత్రను ఇది నొక్కి చెబుతుంది. ఆండ్రాయిడ్ డ్రైవ్ మోడ్, ఆండ్రాయిడ్ ఆటో, సిరి, యాపిల్ కార్ ప్లే, గూగుల్ నెస్ట్, యాపిల్ వాచ్, గూగుల్ అసిస్టెంట్తో సహా మొత్తం శ్రేణి ప్లాట్ ఫామ్ లలో వింక్ మ్యూజిక్ యాక్సెస్ చేయబడుతుంది. అత్యధికంగా స్ట్రీమ్ అయిన తెలుగు పాటలు పాట గాయకులు నా రోజా నువ్వే (హేషామ్ అబ్దుల్ వహాబ్), చమ్కీలా అంగీలేసి (ఢీ,రామ్ మిరియాల),సంతోష్ నారాయణన్ ( నిజమే నే చెబుతున్నా),

సిద్ శ్రీరామ్ఆరాధ్య (కుషి నుండి) (తెలుగు) చిన్మయి, (హేషామ్ అబ్దుల్ వహాబ్, సిద్ శ్రీరామ్)ఎన్నో రాతలోస్తాయి రీమిక్స్ సాంగ్ (ఎస్పీ చరణ్) , సమీర భరద్వాజ్, దర్శన దర్శన (రాజేంద్రన్, హేషామ్ అబ్దుల్ వహాబ్), మావా బ్రో (రామ్ మిరియాల), ప్రియా మిథునం (తెలుగు) కార్తీక్, శ్వేతా మోహన్, పొట్టి పిల్ల (రామ్ మిరియాల)ఓరి వారి(సంతోష్ నారాయణన్)

1. సెప్టెంబర్ 2014: భారతదేశంలో ప్రారంభించ బడింది; 4 రోజుల్లో 1 లక్ష డౌన్లోడ్లను దాటింది. 2. ఫిబ్రవరి 2015: 5 మిలియన్ యాప్ డౌన్లోడ్ లను దాటింది. 3. జూన్ 2015: డేటా సేవ్ మోడ్ను ప్రారంభించింది 4. నవంబర్ 2015: 12 మిలియన్ ఇన్స్టాల్లను దాటింది 5. జనవరి 2016: ఎమ్పి3 ప్లేయర్ ఫంక్షన్ని పరిచయం చేసింది.లోకల్ ఎమ్పి3,ఫైల్ను ప్లే చేస్తుంది. 6. మార్చి 2017: 50 మిలియన్ ఇన్స్టాల్లను దాటింది. 7. జనవరి 2018: 75 మిలియన్ల ఇన్స్టాల్ ను దాటింది. 8. డిసెంబర్ 2018: ప్లేస్టోర్లో భారతదేశవు అత్యంత వినోదాత్మక యాప్గా ఓటు వేయబడింది. 9. జనవరి 2019: 100 మిలియన్ ఇన్స్టాల్లను దాటింది. 10. ఆగస్టు 2022: వింక్ స్టూడియో ప్రారంభించ బడింది. 11. ఆగస్టు 2023: డాల్బీతో వింకీ భాగస్వామ్యం 12. సెప్టెంబరు 2023: లవ్ ఆల్తో పంపిణీకి వెంచర్లు.

# పేద విద్యార్థులకు వైఆర్‌పి ఫౌండేషన్ అండ

## చైర్మన్ వెలిశాల రవి ప్రసాద్.



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :సమాజంలోని పేద విద్యార్థిని, విద్యార్థులకు వై ఆర్ పి ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటూ వారి విద్యకు సహాయ సహకారాలు అందిస్తామని వైఆర్పి ఫౌండేషన్ చైర్మన్ వెలిశాల రవి ప్రసాద్ అన్నారు. బుధవారము తన జన్మదినము సందర్భంగా ఆర్కే పురం లోని వై ఆర్ పి రాష్ట్ర కార్యాలయంలో పేద విద్యార్థిని ,విద్యార్థులకు రూ .5 లక్షల చెక్కులను అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్కరు కూడా ఆర్థిక సమస్యలతో చదువుకు దూరం కాకూడదని ఉద్దేశంతోనే వై ఆర్ పి ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులను గుర్తించి వారి ఉన్నత చదువులకై సహాయం అందజేస్తున్నామని తెలిపారు. ఎవరైనా ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరమైతే వై ఆర్ పి కార్యాలయంలో సంప్రదిస్తే తమ సిబ్బంది ద్వారా వివరాలు తెలుసుకొని వారికి సహాయం చేసేందుకు ముందు ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే వెంకట్ రెడ్డి, నరసింహారావు, ఎడ్ల కృష్ణారెడ్డి, శేషగిరిరావు, మురిశెట్టి శ్రీనివాస్, వాసు, శరత్ చంద్ర, హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.

# మంచినీళ్ళ కొత్త పైప్ లైన్



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :రామ్ నగర్ డివిజన్ హరి నగర్ వైట్ హౌస్ వద్ద మంచినీళ్ల పైపు పగిలిపోవడం జరిగింది. రాంనగర్ కార్పొరేటర్ రవిచారి స్పందించారువాటర్ వర్క్స్ డీ జీ ఎం మోహన్ రావు కి కాల్ చేసి అక్కడ కొత్త లైన్ వేయించడం జరిగింది రామ్ నగర్ కార్పొరేటర్ రవి చారి నీ స్థానికులు అభినందించారు.



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; ఈ రోజు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ద్వారా కేంద్రీయ విద్యాలయ స్కూల్ భువనగిరి లో అవగాహన మరియు ప్రామాణిక రచన పోటీల నిర్వహించారు ఈ కార్యక్రమానికి వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు బి ఐ ఎస్ రిసోర్స్ పర్సన్ గా విద్యార్థులకు బి ఐ ఎస్ యొక్క స్టాండర్డ్స్ దాని ఉపయోగాలు, స్టాండర్డ్ నియమాలపై విద్యార్థులను అవగాహనపరిచారు అనంతరం విద్యార్థులకు స్టాండర్డ్ రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు వుట్టిలో పాల్గొని ఎగ్జామ్ రాసిన విద్యార్థుల్లో 4 ఉత్తమ విద్యార్థులను ఎంపిక చేసి 1స్ట్ ప్రైస్ 1200/- 2ఎండీ ప్రైస్ 800/- 3ర్డ్ ప్రైస్ 600/- మరియూ 4ప్రైస్ 400/- నగదు బహుమతులు ఇవ్వడం జరిగింది, మరియు పాల్గొన్న వారికి బి ఐ ఎస్ తార్పున సర్టిఫికేట్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఐఎస్ సైంటిస్ట్ జిపి యాదవ్, ప్రభాకర్ రిసోర్స్ పర్సన్, గ్రేటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ రమేష్, మరియు దేవానంద్ గారు పాల్గొన్నారు



# గడ్డం ప్రసాదరావు నియామకంపై అభినందనలు

## -మిత్రుడు శాసనసభ స్పీకర్ గా నియమితులు కావడం హర్షణీయం:

### -గొట్టిముక్కల పాండురంగా రావు



హైదరాబాద్,మేజర్ న్యూస్ :ఎమ్మెల్యే గా గెలిపొందిన గడ్డం ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. పట్టభద్రుల జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల పాండురంగ రావు బొకే అందజేసి అభినందన తెలిపారు. ఈ సందర్భంగాగొట్టిముక్కల పాండురంగ రావు మాట్లాడుతూ గడ్డం ప్రసాద్ తనకు సోదరా సామానుడు మిత్రుడు మాది చాలా పాత పరిచయం మా మిత్రుడు వికారాబాద్ శాసనసభ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచినందుకు నాకు చాలా సంతోషకారంగా వుంది అన్నాడు అంతే కాకా ఎమ్మెల్యే గా గెలవడమే కాకుండా శాసనసభ స్పీకర్ గా కూడా కాబోతున్నందుకు మరింత సంతోశకరమైన విషయం అని అన్నారు మరియు శాసన సభ స్పీకర్ గా ఎన్నికవుతున్న సందర్భంగా మా మిత్రుడు కి హార్దిక శుభాకాంక్షలు అని అన్నారు.

# కెసిఆర్‌ను పరామర్శించిన సీనియర్ నాయకులు ఆర్.వి.మహేందర్ కుమార్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు ను బుధవారం గోషామహల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్, టైగర్ ఆర్. వి .మహేందర్ కుమార్ పరామర్శించారు. నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం కేసీఆర్ త్వరగా కోలుకొని ప్రజలకు అండగా నిలవాలని కోరారు.నిత్యం ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే నాయకుడు కేసీఆర్ అని ఈ సందర్భంగా వెల్లడించారు. తెలంగాణ బాపు కెసిఆర్ కోలుకొని తెలంగాణ ప్రజలకు దిశ, నిర్దేశం చేసేలా లక్ష్మి నరసింహ స్వామి చూడాలని మహేందర్ కుమార్ వేడుకున్నారు.

# మల్లు రవికి సత్కారం



ముషీరాబాద్/రవీంద్ర భారతి,మేజర్ న్యూస్:ఆర్ ఆర్ ఫౌండేషన్ /సీల్ వెల్ కార్పొరేషన్/ శృతిలయ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో లో రవీంద్ర భారతి లో సినీ సంగీత విభావరి నిర్వహించారు.పూర్వ ఎం పీ మల్లు రవి కి మహాత్మా గాంధీ స్ఫూర్తి పురస్కారాన్ని అందించారు.కల్చరల్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు గాయని ఆమని బండారు సుబ్బారావు రఫీభీమ్ రెడ్డి ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## చెత్త ఆలోచనల కన్నా చెత్త కాదుగా 'చెత్తబండి'!-రమాదేవి కులకర్ణి

# చెత్తబండి కాదు ఇది విలువల బండి...!!

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : రమాదేవి కులకర్ణి రచన 'చెత్తబండి'76పేజీల కవిత్వం.కవయిత్రి సూటిగా మనల్ని ప్రశ్నిస్తున్నట్లు, కోప్పడుతున్నట్లుగా , ఆవేదన గొంతులో కన్పించగా మంచి కవిత్వాన్ని మనకు అందించారు.శ్రీసుధ కొలచన స్వతహాగా కవయిత్రి.కవిత్వానికి మంచి బొమ్మలు వేసి అబ్బురపరిచారు. 'చెత్తబండి'ప్రతీకగా సమాజంలో నెలకొని ఉన్న చెత్తను కవయిత్రి రమాదేవి కులకర్ణి దీర్ఘకవితగా రాసారు.మనం చేయలేని పనులను చేసే సామాన్యుల జీవనాన్ని సహృదయతతో చూసి మానవీయకోణంలో ఈ కవిత్వాన్ని కులకర్ణి అక్షరీకరించారు. "చెత్త ఎత్తుకొని బతికితే చెత్తకాదు.పాయఖానా కడిగితే కంపుకాదు.రోడ్లు ఊడుస్తే మురికి కాదు.అంట్లుతోమితే అవమానం కాదు.పక్కోడిని దోచుకుని .పెండ్లాలను కొట్టి ఆడకూతుర్లను ఏడిపించి,పాఠాలు చెప్పే పంతుళ్ళయ్యి ఉండి కూడా..ఆడపిల్లను నలిపేస్తూ..ప్రైవేటు ఉద్యోగస్థుల రక్తం తాగుతూ .కులం మతంపేరు మీద హింసలు చేస్తూ హైకల్చర్ ముసుగును వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూ ముసలి తల్లిదండ్రులను ఎక్స్ట్రా లగేజిగా భావించే చెదలు పరమ చెత్తవి!!వీటిని అసహ్యించుకుందాం!!"-ఈ భావాలు రమాదేవి కులకర్ణివి. 'రాతలల్ల ఆదర్శాలు ఒంపుతూ చేతలల్ల చెత్త నింపుకున్న రైటర్లు'..అని ఆమె రైటర్లను ఘాటుగా విమర్శించారు. చుట్టూ ఎంతో హింస జరుగుతున్నా స్పందించని సామాజిక బాధ్యతలేని మనిషిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తుంది.ఆధునికత తలకెక్కిన నాగరికుల దైనందిన జీవితపువిపరీతపోకడలు,అలవాట్లు, జీవననైజాల్ని కవయిత్రి తీవ్రంగా విమర్శించారు.ఈ తీరు మారాలని దుఃఖపడుతుంది కవయిత్రి.బతుకువిధ్వంసాన్ని ఆపి విలువలు కావాలని కవయిత్రి పదునైన కవిత్వం రాసారు.'ఎదిగామనుకుంటున్న మనుషులు విషనాగుల కన్నా భయానకాలు' అంటుంది కవయిత్రి.చెత్త బుద్దుగల పరమ చెత్త జీవితాల్ని ఆమె అసహ్యించుకుంటుంది.ఇది చెత్తబండి కాదు విలువల బండి...!!

# కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

-టిఎస్ఆర్టిసి బలోపేతంతో పాటు కార్మికుల కు ఉద్యోగ భద్రత సర్కారు లక్ష్యం- మధుయాష్కి గౌడ్ -బాధతో 36 సంవత్సరాల బంధాన్ని వదులుకుంటున్నాం -కొందరి స్వార్థం తోనే ఎంప్లాయిస్ యూనియన్ లో చీలికలు -కార్మికుల సంక్షేమం కన్నా పదవులే మిన్న అంటున్న ప్రస్తుత యూనియన్ నాయకులు -ఎంప్లాయిస్ యూనియన్ కి రాజీనామా -ఐఎన్ టీ యుసి లో చేరిక- ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్: ఉద్యమాల ఊపిరితో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం లో దశాబ్ద కాలం పాటు రాచరిక పాలన కొనసాగిందని ,మార్పు కోరుకున్న ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి ప్రజా పాలన కు స్వాగతం పలికారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మధుయాష్కి గౌడ్ అన్నారు. హస్తినాపురం డివిజన్ సాగర్ రింగ్ రోడ్ సమీపంలోని కేకే గార్డెన్ లో టి ఎస్ ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గోపాల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మూడు జోన్ల ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి సభాముఖంగా అందరి నిర్ణయాల మేరకు ఎంప్లాయిస్ యూనియన్ కి రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధు యాష్కి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి అనుబంధమైన ఐ ఎన్ టి యు సి లో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ కార్మికుల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏపీఎస్ ఆర్టీసీ దేశవ్యాప్తంగా మొదటి స్థానాన్ని సాధించుకుందని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన అనంతరం నియంత పాలనలో టీఎస్ ఆర్టీసీ కనుమరుగయ్యే స్థాయికి దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వంలో కార్మికుల పక్షపాతి పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, కార్మికుల సమస్యలు నా సమస్యలుగా భావించి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం టి ఎస్ ఆర్ టి సి కార్మికులను నమ్మించి నట్టేట ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలు 55 రోజుల పాటు సుదీర్ఘంగాసమ్మె ను కొనసాగించి రాష్ట్రాన్ని స్తంభింప చేసామని గుర్తు చేశారు. రాష్ట్రం సాధించుకోవడంలో మా కార్మికుల కృషి అనంతమని అన్నారు. కొత్త రాష్ట్రం కొత్త ప్రభుత్వం మా కష్టాలు తీరుతాయి అని భావించిన మాకు చివరికి ఉద్యోగ భద్రత కరువయే స్థాయికి దిగజారమని అన్నారు. ప్రశ్నిస్తే కేసులు చివరికి రాజ్యాంగం కల్పించిన యూనియన్లను రద్దు చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కి దక్కిందన్నారు. కార్మికులమంతా చందాలు పోగు చేసుకుని యూనియన్ కార్యాలయాన్ని నిర్మించుకున్నామని అన్నారు. 36 సంవత్సరాలుగా వామపక్షాలతో కలిసి ఎంప్లాయిస్ యూనియన్ నీడన సేవలందించామని, ప్రస్తుత యూనియన్ నాయకులకు కార్మికుల సంక్షేమాని విస్మరించడం వలనే యూనియన్ కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వంలో మా కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటామనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీకి అనుబంధమైన ఐఎన్ టి యు సి లో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మల్లేష్, సాయి రెడ్డి ,వినాయక్ రెడ్డి, నగేష్ పటేల్ ,జక్రయ్య ,ఖాసింగౌడ్ ,మాధవి, జయ రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రివర్గంలో బీసీలకు 50 శాతం మంత్రి పదవులు ఇవ్వాలి

**తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు ఏ.రాజేశ్వర్ యాదవ్.**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు రాష్ట కేబినెట్ లో 50 శాతం మంత్రి పదవులు కూడా ఇవ్వాలని తెలంగాణ రాష్ట బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏ.రాజేశ్వర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్ బాగ్లో ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... ఈ విషయంపై కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఖర్గేకి, ప్రధాన కార్యదర్శి కేసి.వేణుగోపాల్ కి, సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞాపన పత్రాలు పంపించామని రాజేశ్వర్ యాదవ్ తెలిపారు. అదే విధంగా త్వరలో ఖాళీ అవ్వబోయే ఎమ్మెల్సీ, రాజ్యసభలలో బీసీలకు 50 శాతం ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో కూడా 50 శాతం బీసీలను నియమించాలని రాజేశ్వర్ యాదవ్ కోరారు. బీసీని ఉప ముఖ్యమంత్రిగా నియమించే వరకు విడతల వారిగా ఆందోళనలు, నిరసనలు




విజ్ఞాపనలు,ఇంద్ర పార్క్ ధర్నా చౌక్, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి రవి కుమార్, ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, సంయుక్త కార్యదర్శి వూసల సత్యనారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శి సాయి వర్ధన్ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసమే డివిజన్లో పర్యటన-కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్:ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో రెడ్డి కాలనీ నందు జిహెచ్ఎంసి శానిటేషన్, జలమండలి, ఎలక్ట్రికల్ అధికారులతో కలిసి పర్యటించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి . శానిటేషన్ వర్కర్స్ బయోమెట్రిక్ అటెండెన్స్ ఆకస్మికంగా పరిశీలించి శానిటేషన్ మరియు కాలనీలో ఇంటర్నల్ రోడ్స్ క్లీనింగ్ సరిగ్గా చేయాలని ఆదేశాలు చేశారు. కాలనీ ప్రధాన రహదారి నందు వద్ద ఉన్న పూడ్చుకు పోయే విధంగా ఉన్న మట్టి కుప్పలను చెత్తను తొలగించడం, ఎండిపోయిన చెట్ల కొమ్మలను తీసివేయడం, రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లను చెత్తా చెదారాన్ని శానిటేషన్ వర్కర్స్ తో తొలగించి శుభ్రం చేయించారు. డ్రైనేజ్ లైన్లు, నీటి సమస్య, వీధి దీపాలు, కరెంటు స్తంభాలు, కరెంటు లైన్లు సమస్యల పై రెడ్డి కాలనీ వాసులతో పర్యటించి సమస్యలు తెలుసుకొని పరిష్కార దిశగా సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డి.ఈ వెంకటేష్, జవాన్ నరసింహ, ఎస్.ఎఫ్.ఏ సురేష్, శరత్, కాలనీవాసులు మోహన్ రెడ్డి, సమరసింహారెడ్డి, శేఖర్ రెడ్డి, అంబయ్య, హరీష్ రెడ్డి, సూరి రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, గూడూరు అవినాష్ రెడ్డి, రాంపురం శ్రీనివాస్, సాయికుమార్, బబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ నియోజకవర్గంలోని ముషీరాబాద్ డివిజన్ బాప్టిస్ట్ చర్చ్ లేన్లు వాటర్ పైప్లైన్ పనులను ప్రారంభించిన ముషీరాబాద్ శాసనసభ్యులు శ్రీ ముఠాగోపాల్ బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జైసింహ, స్థానిక డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, నాగులు యాదవ్, బిక్షపతి యాదవ్, లక్ష్మణ్ గౌడ్, టెంట్ హౌస్ సీను, శ్రీధర్ గౌడ్, లక్ష్మీ గణపతి దేవస్థానం చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్ ,భాస్కర్, బలవంత రాజ్, ఆకారం శ్రీనివాస్, గోరఖ్నాథ్, జావిద్ ఖాన్, మచందర్, తదితరులు పాల్గొన్నారు.ముషీరాబాద్ మేజర్ న్యూస్



# సమాజంలో మానవతా విలువలు పెరగాలి

-సమాజ హితం భాధ్యతగా స్వీకరించాలి

-ప్రైవేట్, కార్పోరేటర్ ఆసుపత్రులు ఉచితంగా ప్రథమ చికిత్స అందించాలి

-హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ ఏ.ఎస్. శ్రీనివాస్



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః సమాజ హితం ప్రతి ఒక్కర బాధ్యత సమాజంలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు, ఉన్నత స్థితిలో ఉన్న వారు తమ వంతుగా తమకు చేతనైనంతలో పేదలు, అనాధలకు సహాయ సహకారాలు అందించాలన్నది ప్రతి ఒక్కరి కోరిక. అందు కనుగుణంగా సమాజంలో మానవతా విలువలు పెరగాలి, జీవన ప్రయాణంలో జరుగుతున్న చిన్న చిన్న ప్రమాదాలను చూసినపుడు మానవీయ కోణంలో తమకు చైతనైనంత వరకు సహకారం అందించాలి. ఆ దిశగా సమాజంలోని ప్రైవేట్, కార్పోరేట్ ఆసుపత్రులు పయనించాలని, ప్రమాదాలతో, అనారోగ్యంతో ఆసుపత్రులకు వచ్చే వారికి తమ వంతుగా ఉచితంగా ప్రథమ చికిత్స అందించి తమ వంతు మానవతను చాటుకోవాల్సిన అవసరం ఉందని, అది తమ బాధ్యతగా స్వీకరించాల్సిన అవసరం ఉందని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఏ.ఎస్. శ్రీనివాస్ కోరారు. ప్రమాదాలు కానీ, రకరకాల జబ్బులతో కానీ ఆసుపత్రికి వచ్చిన వారికి ప్రథమ చికిత్స అందించాల్సిన బాధ్యత ప్రైవేట్ ఆసుపత్రులపై ఉందని, ఇదేమీ కాతని పట్టించుకోకుండా డబ్బుకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం సరైన పద్ధతి కాద ని ఈ విషయాలపై పాలకవర్గాలు ఆలోచించాలన్నారు. క్షతగాత్రులై బాధపడుతున్న బాధితులను గంటలు గంటలు నిలబెట్టడం లేదా డాక్టర్లు ఏమత్రం పట్టించుకోకపోవడం, ఫీజు కడితేనే వైద్యం చేస్తామని తెలపడం దుర్మార్గమైన చర్య అని ఇలాంటి ఆసుపత్రులపై ప్రభుత్వాలు సమగ్ర విచారణ జరిపితగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రతి ఆసుపత్రిలో ప్రథమ చికిత్స జరపవలసిన బాధ్యత ఉన్నదని బాధ్యత విస్మరించిన ఎడల అట్టి ఆసుపత్రి లైసెన్స్ రద్దు చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యులను ప్రజలు మరొక దైవంగా భావిస్తారని వాళ్లు రాక్షసులుగా మారకూడదని భావిస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. తప్పుడు ధృవ పత్రాలతో ఎంబిబిఎస్ డాక్టర్లుగా చలామణి అవుతున్న వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. విపరీతమైన ఫీజులతో కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల వారు ప్రజలను బాధపెడుతున్నారని అవసరం లేని పరీక్షలు చేయించుకోమంటు తమ ఇష్టాను సారంగా వ్యవహరించే వైద్యులపై వైద్య ఆరోగ్య శాఖ దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. తమ ఇష్టాను సారంగా వ్యవహరిస్తు వైద్య శాస్త్రానికే కళంకం తెస్తున్న వారిని గుర్తించి కఠిన శిక్ష విధించాలన్నారు. చట్టాలను ఉల్లంఘిస్తు, మానవ హక్కులను కాలరాస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఏ.ఎస్. శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# పూర్ణ సుధ 'కొలచన'



ముషీరాబాద్ /రవీంద్ర భారతి ,మేజర్న్యూస్ : శ్రీసుధ కొలచన రచన 'పూర్ణసుధ' బాలల కోసం కవిత్వం రాశారు. 70కవితలు ఈ పుస్తకంలో ఉన్నాయి. పండుగలు, దేవుళ్ళు, చెట్టు,సీతాకోక చిలుక, పల్లె...తదితర అంశాలపై చిన్నారులకు అర్దమయ్యేలా మినీ కవితలు రాసారు శ్రీసుధ .చదువే నీకు తోడు,భయాన్ని ఇక వీడు అంటూ విద్యార్థులకు ధైర్యం చెబుతున్నారు. మావి చెట్టుకు కట్టనా ఉయ్యాల /రావి చెట్టుకు కట్టనా ఉయ్యాలా అంటూ అట్లతద్ది గూర్చి చెప్పారు.

తల్లిని ప్రేమించాలి, తండ్రిని ప్రేమించాలంటుంది కవయిత్రి. కురవాలి మురిపాల వాన/కరగాలి భేషజాలు లోన అని బాలలను వానలో తడిపేస్తుంది. హైలెస్సో హైలెస్సా.. అలలపై పడవసాగిపోవాల/గంగమ్మతల్లి సల్లగా సూడాల –అంటూ అలలపై పడవ ప్రయాణాన్ని ఆమె వివరించారు. మానస వీణతంత్రి మా అమ్మ ముక్కుపుడక అనడం కవయిత్రి కవితాచమత్కారానికి మచ్చుతునక! అమ్మ ఆవు ఇల్లు ఈగ కమ్మనైన తెలుగు పదాలు గుమ్మపాలవంటివి మమకారం పంచిపెట్టేపీచుమిఠాయిలాంటివి...!! బాలల కోసం విలువైన కవిత్వం రాసారు ఇది జ్ఞాన సుధ...పూర్ణసుధ!!

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన వెంకిర్యాల ఎంపీటీసీ




బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని వెంకిర్యాల ఎంపీటీసీ గండు వసంత బస్వయ్య యాదవ్ బుధవారం రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారం, పౌరసంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప స్వామి దేవాలయంలో

# ఘనంగా మండల మహోత్సవం

### పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోమన్ రెడ్డి



*నల్లగొండ జిల్లా బ్యూరో*

నల్లగొండ పట్టణంలోని కలెక్టరేట్ వద్ద శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం మండల పూజా మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మండల పూజ మహోత్సవానికి అయ్యప్ప స్మాములు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి పృథ్వీధర్ రెడ్డి, పోలే జయకుమార్, నాగేశ్వరరావు, ఆలయ గురుస్వామి రాంపాటి శ్రీనివాస్, ఆలయ అర్చకులు శవణ్ కుమార్ శర్మ, సురేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# జోడు సేవలో పాల్గొన్న భక్తులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హెూమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మ వారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 22,65,421.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి ఊరేగింపు





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో అయ్యప్ప భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామి వారి ఉత్సవాలు మహాగణపతి హెూమంతో పాటు కేరళ తాంత్రికలచే 108 కలశాలతో అష్టోత్తర పూజా, సర్వాభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి పూలరథంతో దీపాల వెలుగులతో కేరళ డప్పు వాయిద్యాల మధ్య అయ్యప్ప స్వామి భజనలతో ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి చక్ర స్థానాన్ని నిర్వహించి అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవాలను ముగించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయ గౌరవ అధ్యక్షులు రాపోలు రామ చంద్రం, అధ్యక్షుడు మెరుగు గోపాల్, భారత లవ కుమార్, గురుస్వాములు గంగాపురం వెంకటేశం, యన్నం శివకుమార్, రేపాక జగన్, కీర్తి సంజీవ, కొట్టం కరుణాకర్ రెడ్డి, అంకం మురళి, తండ వెంకటేశం, నాగేష్, కిషన్ శ్రీనివాస్, చేరాల లింగస్వామి, ఆడెపు అరవింద్, వీరేష్, కర్నాటి నరసింహ పాల్గొన్నారు.

# సమ్మె బాటలో తపాలా ఉద్యోగులు

### గ్రామీణ ప్రాంతాలలో పోస్టల్ సేవలకు అంతరాయం




నూతనకల్, మేజర్‌న్యూస్ : కమలేష్ చంద్ర కమిటీ సిఫారసులను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నందున దేశవ్యాప్తంగా గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెబాటలో భాగంగా మండల కేంద్రంలోనీ తపాలా కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపాలా ఉద్యోగులు వెంటనే 8 గంటల పనిని కల్పించి సివిల్ సర్వెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ జిడిఎస్ ఉద్యోగులకు 12,24,36 సంవత్సరాల సర్వీస్‌కు అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని జిడిఎస్‌లకు వెంటనే వైద్య సదుపాయం కల్పించాలని గ్రూప్ ఇన్సూరెన్స్ గ్రాట్యుటీ 5 లక్షలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్మాలు తపాలా ఇబ్బంది సోమేశ్వరరావు, భాస్కర్, నవీన్, ప్రియాంక, దివ్య, నాగరాజు, సతీష్, నసీరుద్దీన్, నాగు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి ఉపాధ్యాయులు స్నేహితుల చేయూత



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండలంలోని దేవుని గుట్ట తండాకు చెందిన గుగులోతు వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న శ్రీ విద్యా భారతి హై స్కూల్ తుంగతుర్తి ఉపాధ్యాయులు, 2000బి2001 వ సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ స్నేహితులు బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించి 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అతని భార్య తారాబాయికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నసీరుద్దీన్ తాళ్లపల్లి సోమన్న మల్లయ్య స్నేహితులు వగలగాని మల్లేష్ గుండగాని సుధాకర్, గుగులోతు ఈరోజి, వెలుగు సైదులు, ఆంబోతు ఈరులు పాల్గొన్నారు.

# కుందూరు బ్రదర్స్ ముఖ్యమంత్రిని విందుకు ఆహ్వానం



హాలియా, మేజర్‌న్యూస్ : టిపిసిసి ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్ రెడ్డి. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి. హైదరాబాద్ ఇంటిలో ఆహ్వానం మేరకు ఆదిత్యం స్వీకరించి విందులో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రాష్ట్ర మంత్రులు పాల్గొనడం జరిగినది. నాగార్జునసాగర్ నియోజకవర్గ సమస్యలు. నల్గొండ జిల్లా పరిపాలన అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి గురించి చర్చలు జరిగినట్లు ప్రజలు అనుకొనుచున్నారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశంకు అభినందనలు

### ఎండి. జమీరోద్దీన్

రామన్నపేట, మేజర్‌న్యూస్ : నకిరేకల్ వేముల వీరేశంను, రామన్నపేట పట్టణా అధ్యక్షులు ఎండి.జమీరోద్దీన్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి బోకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రామన్నపేట పట్టణంలో పలు అభవృద్ధి పనులు చేయాలని, ఎమ్మెల్యే వేముల వీరేశంను, ఎండి జమీరోద్దిన్ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లెంకల జ్యోతి ప్రవీణ్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు సాల్వేరు ప్రవీణ్, లవణం సాయికుమార్, ఎదుగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

